డబ్బుకోసం

భమిడి వెంకటేశ్వర్లు



వెంకటావుకు అర్జంటుగా మూడొందలు కావాలి. జీతం తీసుకొని పదిరోజులయింది. అప్పుడే ఏ అవసరం కల్గిందో? జీతానికి, చేయబోయే ఖర్చులకు సంబంధం లేని అదనపు ఖర్చులొచ్చాయి వెంకటావుకు.

ప్రతీనెలా పదో తేదీనుంచే వెంకట్రావుకు కోపం, చిరాకు కలుగుతుంటాయి అప్పట్నుంచీ జీతాల రోజు కోసం ఎదురు చూస్తాడు.

పదిహేనేళ్ళ నుంచి వుద్యోగం చేసే వెంకట్రావుకు పదకొండేళ్ళ క్రితమే పెళ్ళయి, యిప్పుడు ఇదరు పిలల తండ్రి అయ్యాడు.

మంచో, చెడో వెంకట్రావు ఇంటిస్థలం కొన్నాడు. స్థలం వుంది కాబట్టి యిల్లు కట్టాలి. కట్టాలంటే డబ్బుకావాలి. ఆ డబ్బు ఆఫీసులో అప్పురూపంలో లభిస్తుంది. అయితే ఆఫీసు వాళ్ళిచ్చే అప్పుతో యిల్లు అవదు. అందుకోసం మరికొంత అప్పు చేయాలి.

ఇలు కట్టేందకు ఆఫీసు వాళ్ళు పాతి! వేలు అప్పు యిస్తే మరో పాతికవేల పా: డెంటు ఫండు నుంచి, కోపరేటివ్ బాంక నుంచి, స్నేహితుల దగ్గర తెచ్చి యిల్లు పూర్తిచేసాడు వెంకటావు స్నేహితులక తప్ప, మిగిలిన బాకీలు తన చేతితో తీర్చక్కర్లేదు అతను. ఆఫీసు వాళ్ళే అన్ని బాకీలు వసూలు చేస్తూ, మిగిలిన జీతం చేతిలో పెడ్తారు కాబట్టి వెంకట్రావుకు అప్పు తీసుకోవట్టే వుండేది.

పోతే ఆఫీసులో "ఇల్లు పూర్తయినట్టు సర్టిఫికేట్" యివ్వని కారణంగా, జీతంలోంచి వందరూపాయలు కోసేసి, మిగిలిన జీతం యిచ్చేసరికి, పూర్తికాని పనులు వెంటనే చేయించేడు. అందుకు ప్రావిడెంటు ఫండు, బాంకు నుంచి తీరిన అప్పును పునరుద్ధరించక తప్పలేదు అతనికి కొన్నాళ్ళు ఆఫీసులో యిచ్చిన మెమోలకు ఏవో కారణాలు చెపుతూ మరి కొంత గడువు కోరాడు వెంకటావు. ఏలాగయితేనేం, యీ కారణంగానైన యిల్లు పూర్తిచేసినందుకు హాయిగావుంది అతనికి.

వెంకటావుకు యిప్పుడు జీతం నుంచి కోతలుపోగా చేతికొచ్చేది రెండువందల డబ్బైయిదు మాత్రమే! అయితే మరో అంత "ఇంటి అద్దె" రావడంతో సంసారాన్ని అలి

కష్టం మీద నడుపుతున్నాడతను. ఈ పెరుగుతున్న ధరల్లో, లతను ఎలా సంసారం సాగిస్తున్నాడో?

తన స్వంత యింట్లో వుంటూ అయిదు వందల ఏభై రూపాయలతో పాలవాడ్ని, రేషను షాపు, కిరాణా, స్కూలుఫీజులు మొదలైన అన్ని రకాల ఖర్చులు చేయాలి. అయితే వెంకటావు, తనకన్న తక్కువ ఆదాయం వచ్చే వాళ్ళు ఎలా బతుకుతున్నారో అని ఆలోచిస్తుంటాడు

ప్రతినెలా ఏభై అరవై రూపాయలు చిల్లర వడ్డీలు కట్టేందుకు అప్పు చేస్తుంటాడు అయితే పాత బాకీలు తీర్చేందుకు కొత్తగా అప్పులు చేయడం వెంకటావుకు అలవాటయింది.

వెంకటావు చేసే మంచి పని— అందరి బాకీలు తీర్చి, నెల సామాన్లు తెచ్చి యింట్లో పడేసి తన బాధ్యత తీరిపోయిందను కొంటాడు అతని భార్య తెలివిగా, జాగ్రత్తగా సంసారం చేస్తుంది కనుక, వెంకటావుకు యిబ్బందేమీ వుండదు.

కాని ఆనెలలో వెంకటావుకు అర్జంటుగా మూడొందలు అవసరమొచ్చింది. మునిసిపాలిటీ 'టాక్సు' గుమస్తాకు 'లంచం' తాలూకు ఆఖరివాయిదాలో వందరూపాయలు యివ్వాలి; స్కూళ్ళు తెరిచారు కాబట్టి పిల్లలకు ఫీజులు, పుస్తకాలు, బూట్సు, నోట్సులు, యూనిఫాం కోసం, పంపులకోసం 'ప్లంబరు'కు కొంచెం 'ముడుపు' యివ్వాలి రాబోయే నెలలో భార్య పుట్టినరోజుకు చీరకొనాలి. మూడొందలతో యివన్నీ గట్టెక్కకపోయినా, ఆ మాత్రం వుంటే ధైర్యంగా వుంటుందని వెంకటావు అభిప్రాయం.

"అయితే మళ్ళీ ప్రావిడెంటు ఫండు నుంచో బాంకు నుంచో అప్పు అడగండి" అతని భార్య వుచిత సలహా యిచ్చింది.

"ఆ మాత్రం నాకు తెలీదా?... ఇంత వరకు తీసుకున్న అప్పుతీరకుండా మళ్ళీ మనకు అవసరమని అప్పు యిస్తారనుకున్నావా?... నాలుగు నెలలయితేగాని ఒక్క రూపాయి కూడా యివ్వరు" అన్నాడు వెంకటావు.

"పోనీ మీ నాన్నగార్ని అడగండి. ఏంత సేపూ ఆ చిన్న కొడుక్కు వేలుపెట్టి యిల్లు కట్టిస్తున్నారుగాని, మీకేమీ యివ్వక్కర్లేదా" మామగారి మీద కోపాన్ని ఆ విధంగా ప్రదర్శించింది వెంకటావు భార్య.

"సర్లే. ఇప్పటికే మన దగ్గరేదో వుందని, యింట్లో పనులు చేయిస్తున్నామని అను కొంటున్నారు. ఇపుడెళ్ళి డబ్బడిగితే నమ్మ తారా? పైగా యిదివరకు తెచ్చిన రెండొందలు గుర్తు చేస్తే..." అన్నాడు వెంకటావు.

వెంకటావు భార్యకి సినిమా చూపించి అర్నెల్లు అయింది తనకు నాలుగు జతల బట్టలున్నా ఎలా గో బండి నడుపుతున్నాడు ఏం చేస్తాడు పాపం?

ఆఫీసుకు టైము అవగానే, ఆ సంభాషణ అంతటితో ముగిసింది.

వెంకటావుకు ఎవర్నైనా డబ్బు అడగాలంటే బాధగా వుంటుంది. ఇవ్వలేక కాదు అనుకొన్న టైముకు యివ్వలేకపోతానేమో అని. ఆ టైముకు యివ్వకపోతే, మళ్ళీ ఏ ముఖం పెట్టుకొని తిరువాత అడగాలం? అందుకని మరొకరి దగ్గర అప్పుచేసి, పాత బాకీ తీరుస్తాడు

సైకిలు తీయబోతుంటే తనలాగే భారంగా కదిలింది గాలిలేక సైకిలు టైర్లు భూదేవిని శరణు వేడినట్టున్నాయి. అప్పుడు గాని వెంకటావుకు గుర్తురాలేదు— టైర్లు, ట్యూబులకోసం మరో ఏభై రూపాయలు ఖర్చు కలపలేదని.

"ఎందుకండీ ఆ సైకిలుతో అవస్థ? హాయిగా అమ్మేసి స్కూటరు కొనకూడదా?" అంది అతని భార్య.

ఆఫీసులో స్కూటరు అడ్వాన్సు ఒక్కటే మిగిలిందని అతని భార్యకు తెలుసు ఏదో అందరిలాగే వెనకాల కూర్చుని హాయిగా వెళ్ళచ్చు అనుకొంటుందిగాని, పెట్రోలు ధర రోజు రోజుకు పెరుగుతుందని, ఏదో రిపేర కోసం ఎక్కువగా ఖర్చు పెట్టాలని మాత్రం యింకా ఆమెకు తెలియదు కాబోలు!

తన సైకిలుకు అయ్యే ఖర్చును బడ్జెట్లో ప్రావిజను లేక రెండు నెలల్నుంచి పంచరు వేయించి కాలక్షేపం చేస్తున్నాడు అఫీసుకు వెళ్ళాలంటే సైకిలు ముఖ్యం. లేదా బస్సు. అంటే బస్సు కోసం మరో పాతికరూపాయలు ఖర్చన్నమాట.......

ఇంట్లో కేవలం పదిరూపాయలున్నాయి ఇంకా యిరవై రోజులు గడవాలి పది రూపాయల నోటు మారిస్తే ఖర్చు అయిపోతుందని అర్ధరూపాయి విడిగావుంటే జేబులో వేసుకొని ఆఫీసుకు బయలుదేరాడు వెంకటావు.

అతను రోడ్డుమీద భారంగా నడుస్తున్నాడు. ఛీ... ఛీ... వెదవ బతుకు... ఇంతకన్నా చావటం మేలు... ఏందుకొచ్చిన ఇల్లు. ఎవరి కోసం.. అప్పుచేసి యిల్లు కట్టకపోతే. చాలీచాలని జీతంతో సంసారం గడవక యిన్ని యిబ్బందులా... ఏన్నాళ్ళిలా... ఏవో ఆలోచనలతో విసురుగా నడుస్తున్నాడు వెంకటావు

ఆఫీసు చేరే సరికి పదిన్నర యింది. అటెండెన్సు రిజిస్టరు ఆఫీసరు రూములోకి వెళ్ళిపోయింది ఆలస్యంగా వచ్చినందుకు ఆఫీసరు ఏం తిట్టుతాడు— అనుకొంటునే ఆఫీసరు రూములోకి వెళ్ళి అటెండెన్సు రిజిస్టర్లో సంతకం చేసి బయటపడ్డాడు వెంకటావు

ఆఫీసరు ఏ 'మూడ్లో' వున్నాడో, వెంకటావుకు అక్షింతలు పడలేదు. ఈ రోజుకు బతికి పోయాననుకొన్నాడు

కుర్చీలో చతికిల బడ్డాడు. చేసేందుకు బోలెడు పనుంది కాని నేడుబుద్ధి కావటం లేదు నేడువాలసిన ఖర్చులు చాలావున్నాయి. కానీ డబ్బులేదు ఎలాగ? ఏవర్ని అడగాలి? ఎలా తీర్చాలి?... ఆలోచిస్తు కూర్చున్నాడు వెంకటావు.

మామూలుగా తను అప్పు తీసుకొనే వాళ్ళని గురించి ఆలోచిస్తున్నాడు "అయినా యివాళ యింకా పదిహేను రోజులకు అప్పుడే అప్పా? ఏమనుకొంటారో?", అన్న ఆలోచన కలిగిందని అడగలేకపోయాడు. అవసరం అటువంటిది ఏం చేస్తాడు?

"పోనీ ఈ సారి రాజ్యలక్ష్మిని అడిగితే!.. ఎటూ ఆమెకు అంతగా ఖర్చు వుండదు... ఛ... ఛ... ఆమెనా ఎలా అడగాలి? పోనీ ప్రయత్నం చేసి చూస్తే,

రాజ్యలక్ష్మి వేరే సెక్షన్లో వుంటుంది. అర్నెల్ల క్రితమే తనకి పరిచయం. ఏదో భర్తతో పాటు, అప్పుడప్పుడు అతనితో కూడా ఏ శుక్రవారం నాడో, వెంకటావును చూసి నప్పుడో కోరిక కలగ్గానే, గృహం తీర్చుకొంది నాలుగు సార్లు. బహుశా ఆఫీసుకు దగ్గ రోనే యిల్లు వుండటంతో ఏ లంచ్ టైము లోనో వెంకటావును యింటికి ఆహ్వానించి, అతనికి భోజనం పెట్టించి, తను తృప్తి పడేది. అంత మాత్రాన ఏదో ఆమెను డబ్బు అడగ

డమా? రాజ్యలక్ష్మి అప్పుడప్పుడు అందించే యీ సుఖానికి తానేం చేయగలిగేడు? ఆమె ముచ్చటపడి కొనుక్కొన్న చీరలో కొంత కరువు భత్యం బకాయిల్లోంచి యిచ్చాండతే! ఆ చీరలోనే తను సుఖం అందించింది వెంకట్రావుకు డబ్బు అడగాలని లేదు

ఒంటిగంట అయేసరికి వెంకట్రావు ఓ రౌండు కొట్టొచ్చాడు సుధాకర్, గౌతమ్, రామారావు – ఎవరూ యివ్వలేదు వాళ్ళకే కష్టంగా వుందని, యీసారికి యేమీ అనుకోవద్దనీ చెప్పారు పోతే మల్లయ్య, విశ్వనాథం మిగిలారు వాళ్ళు మాత్రం తనని ఆదుకుంటారా?

"అలా వున్నారేం?" రాజ్యలక్ష్మి అడిగింది

ఆ ప్రశ్నకు వెంకట్రావు వులిక్కిపడ్డాడు మనసుకు వూరట కలిగింది వెంటనే యీ లోకంలోకి వచ్చాడతను

"అబ్బే ఏంలేదు మామూలుగానే వున్నానే!" తడబడుతూ సమాధానం యిచ్చాడు వెంకట్రావు

"లేదులెండి మీరు దేనికోసమో 'వర్రీ' అవుతున్నారు"

ఏం సమాధానం చెప్పాలో తెలియలేదు కాని మనస్సు మాత్రం "ఫరవాలేదు అడుగు" అని ముందుకు తోస్తోంది "అవకాశం విని యోగించుకో" అని మరో చోట్నుంచి వినబడుతోంది కడుపులో ఆకలి నడిచి వచ్చినందుకు కాళ్ళు లాగుతున్నాయి క్యాంటీనుకెళ్ళేందుకు ఓపిక ఎల్లాగో తెచ్చుకొన్నా, కౌంటర్లో టోకెన్ను తీసుకోవాలంటే జేబులో అర్ధరూపాయి ఎలా సరిపోతుంది?

తనకు కావలసిన మూడొందలు మరోసారి గుర్తొచ్చాయి రాజ్యలక్ష్మి దగ్గరకెళ్ళాడు వెంకట్రావు

"మీరు టిఫిన్‌కెళ్ళరా? నేను టిఫిను తేలేదు పోనీ మా యింటికెడదాంరండి" అంది రాజ్యలక్ష్మి

కాసేపు ఆమాటలకు తన్ను తాను మరిచిపోయాడు వెంకట్రావు లంచ్‌టైములో రాజ్యలక్ష్మితో ఆ గంటసేపూ ఖర్చులు, కష్టాలు మరిచిపోవచ్చు ఆమెతో వెడితే యిద్దరికీ ఆకలి తీరుతుంది ఆహ్వానాన్ని మన్నించాడు వెంకట్రావు

వెంకట్రావు రాజ్యలక్ష్మిని అనుసరించాడు. ఇద్దరూ రెండున్నరకి తిరిగొచ్చారు.

డబ్బుకోసం

"ఏం వెంకట్రావ్ అల్లావున్నావే?" అని ప్రశ్నించాడు, అతనితో పనిచేసే మధుసూదన్

మధుకు ఏ లోటూలేదు భార్య కూడా వుద్యోగం చేస్తోంది పైగా తండ్రి అప్పుడప్పుడు డబ్బు పంపిస్తుంటాడు అయినా మధు ఎప్పుడూ అప్పులుచేస్తూనే వుంటాడు ఏం చేస్తున్నాడో అర్థం కాదు మరి!

"ఏముంది? నీకున్న అవసరమే నాకూ వచ్చింది అర్జంటుగా మూడొందలు కావాలి ఏమైనా సర్దగలవా? సుధాకర్, గౌతమ్, రామారావుల్ని అడిగొచ్చేను లాభం లేకపోయింది పోతే మల్లయ్య, విశ్వనాథం మిగిలారు అడగాలా వద్దా అని ఆలోచిస్తున్నాను" అన్నాడు వెంకట్రావు

వాళ్ళ ద్వారానే వెంకట్రావు మధుకు అప్పుడప్పుడు అప్పు యిప్పిస్తాడు

> **వక్రత్వం**
>
> **వలుగాకుల మూకకు**
> **కోకిలగానం ఒక అపశ్రుతి!**
> **దివాంధాల కళ్ళకు**
> **గాఢాంధకారమే ఒక దివ్యద్యుతి!**
>
> **– దిలావర్**

"చూడు వెంకట్రావ్ ఇటువంటి బాధలు మరిచిపోడానికే 'మందు' పుచ్చుకోవాలి ఈ రోజు సాయంత్రం మనం 'ఈగిల్ బారు'కెళ్ళాలి ఎందుకో తెలుసా? ఆ రోజు, మా అబ్బాయి పుట్టినందుకు నీకు పార్టీ యివ్వలేదు ఈ రోజు నీకు యిస్తాను సరేనా?" అన్నాడు మధు

వెంకట్రావుకు 'మందు' అలవాటులేదు మధు యిప్పిస్తానంటున్నాడు కాబట్టి, రుచి చూద్దామనుకొని 'సరే' అన్నాడు అతను

వెంకట్రావు మల్లయ్య, విశ్వనాథాల్ని కూడా డబ్బు అడిగొచ్చేడు లేదన్నారువాళ్ళు డబ్బు లేకపోతే బతకడం ఎంత కష్టమో తెలిసింది వెంకట్రావుకు కాని తన అవసరాలు ఎలా వాయిదా పడతాయి?

సాయంత్రం మధుతో 'ఈగిల్ బారు' కెళ్ళాడు వెంకట్రావు ఆ సీసాల పేర్లు అతనికి తెలియవు కాబట్టి, మధు బేరర్‌తో ఏదో చెప్పాడు తీసుకురమ్మని

బేరర్ రెండు 'కింగ్ ఫిషర్' బీర బాటిల్సు తెచ్చి రెండు గ్లాసుల్లో పోసి వెళ్ళాడు చిప్సు, మిక్చర్ ఆర్డరిచ్చాడు మధు బీరు ఎలా తాగాలో మధు సూచనలిచ్చాడు వెంకట్రావ్‌కు

వెంకట్రావు సగం గ్లాసు తాగేసరికి, మధు మరో బీరు బాటిలుకు ఆర్డరిచ్చాడు కబుర్లు చెప్తూ బీరు తాగుతున్నారు వాళ్ళు

"నాగరిక ప్రపంచంలో 'మందు మగువ' అలవాటు లేకపోతే ఎందుకూ పనికిరాడు. ఏమంటావ్?" అన్నాడు మధు

"   "

వెంకట్రావుకు బీరు నెమ్మదిగా గొంతుకి దిగుతుంటే, సెల్లైన్ బాటిల్లోంచి సెలైను గొట్టం ద్వారా శరీరంలోకి ఎక్కుతున్నట్లుగా అనిపించింది

అప్పుడే వెంకట్రావు ఎదురుగా ఫుల్ సూట్‌లో వున్న వ్యక్తి వచ్చి కూర్చొన్నాడు బేరరుకు ఏదో ఆర్డరిచ్చాడు బేరరు ఏవో బాటిల్సు, ఐసు, ఆనియనుపీస్‌లు, మటన్ బిరియానీ తెచ్చాడు అవన్నీ టేబుల్ సగం ఆక్రమించాయి వీటి పేర్లు మధు ద్వారా వెంకట్రావు తెల్సుకొన్నాడు

గ్లాసులో బీరు అయేసరికి, వెంకట్రావుకు మూడొందలసంగతి గుర్తొచ్చింది బాటిల్లో మిగిలిన బీరును మధు గ్లాసులో పోసాడు

అప్పటికి వాళ్ళొచ్చి గంటన్నర దాటింది ఎదురుగా కూర్చున్న వ్యక్తి అన్నీ ఖాళీ చేసేసేడు అతను పూర్తిగా 'డౌను' అయ్యాడు బిల్ పెట్టేసి బేరరు వెళ్ళాడు అతను టేబిల్ పై వాలిపోయాడు

ఆత్రుతగా అతని బిల్ చూసాడు వెంకట్రావు "ఇంతింత డబ్బు మందుకోసం ఎలా ఖర్చుపెడతారో? ఆ డబ్బు తనలాంటి వాళ్ళకిస్తే పుణ్యం పురుషార్థం కలుగుతాయి కదా!" అనుకున్నాడు వెంకట్రావు

సూట్‌వాలా పర్సులోంచి రెండు వంద రూపాయల నోట్లు తీసి సాసర్లో పెట్టాడు బేరరు బిల్లు తీసికెళ్ళి, మిగిలిన డబ్బు తెచ్చి సాసర్లో పెట్టడం సూట్‌వాలా గమనించనే లేదు వెంకట్రావు అతన్ని మొదట్నుంచీ గమనిస్తూనే వున్నాడు

మరో పావుగంట తర్వాత సూట్‌వాలా సాసర్లో వున్న డబ్బు లెక్కపెట్టుకోకుండానే జేబులో పెట్టుకొని సోంపు నోట్లో వేసుకొని వెళ్ళిపోయేడు.

డబ్బు కోసం

వెంకట్రావు బారులో అందరి ముఖాలకేసి చూస్తూ మధ్య మధ్య మూడొందల విషయం జ్ఞాపకానికి రావడంతో రెండో గ్లాసులో బీరు తాగేసరికి, మధు నాలుగు బాటిల్సు ఖాళీ చేయటం ఆశ్చర్యమనిపించలేదు. మధు మరో బీరు, మటన్ బిరియానీకి ఆర్డరిచ్చాడు

ఒక బీరు బాటిల్ తాగేసరికే వెంకట్రావుకు కళ్ళు బరువుగానూ, చూపు మసకగ్గానూ తోచింది మధు అయిదో బాటిలుతో మటన్ బిరియానీ సునాయాసంగా లాగిస్తున్నాడు అయితే మధు ముఖంలో మత్తును వెంకట్రావు గమనించకపోలేదు

సూట్‌వాలా తనతో తెచ్చిన బ్రీఫ్‌కేసు తీసికెళ్ళలేదని వెంకట్రావు చూశాడు తాగిన మైకంలో, మత్తులో పడా ఎడిగ వెళ్ళిపోయాడు అరగంట అయినా బ్రీఫ్‌కేసు కోసం రాలేదు బేరరు కూడా చూడలేదు

"ఆ బ్రీఫ్‌కేసులో ఏముందో? దాన్ని ఎవరు తీసుకొంటారు? బారు యజమాని సూట్‌వాలాకు అందజేసాడా? పోనీ తనదే అనుకొని ఎందుకు తీసుకుపోకూడదు? సూట్‌వాలా రీవినిబట్టి అందులో డబ్బు వుండేవుంటుంది? పాపం ఎంత బాధ పడతాడో?" వెంకట్రావు టైముచూశాడు తొమ్మిది అవస్తోంది

మధు మత్తుగా వున్నాడు తను యిప్పుడా బ్రీఫ్‌కేసు తీసుకుపోయినా మధు తెలుసుకోలేడు

బేరర్ బిల్ తెచ్చాడు మధు వంద రూపాయల నోటు సాసర్లో వుంచాడు మిగిలిన డబ్బు బేరర్ తెచ్చాడు మధు జేబులో పెట్టుకొని బయటకు నడిచాడు

వెంకట్రావు బ్రీఫ్‌కేసుతో మధు వెనకాల నడిచాడు రోడ్డుమీదకు రాగానే ఎదురుగా వున్న ఆటోలో యింటికెళ్ళిపోయాడు మధు

"అమ్మయ్య! మధు బ్రీఫ్‌కేసు గమనించలేదు' అనుకొన్నాడు వెంకట్రావు

"తను ఎలా వెళ్ళాలి? బస్సులో వెళ్ళేందుకు అర్ధరూపాయి సరిపోతుంది మరి రేపు సంగతేమిటి? పోనీ నడిచి వెడితే ఈ బ్రీఫ్‌కేసుతో చీకట్లో నడుస్తుంటే ఎవరైనా తన్ని అది కాస్తా లాక్కుపోతే?'

సూట్‌వాలా రీవిని బట్టి బారులో ఖర్చు చేసినదాన్ని బట్టి అతను బాగా డబ్బున్నవాడయుంటాడు బ్రీఫ్‌కేసులో తప్పకుండా డబ్బువుండే వుంటుంది తాగిన మైకంలో బ్రీఫ్‌కేసు తీసికెళ్ళడం మరచిపోయాడు, పాపం!

ఇల్లుచేరగానే వెంకట్రావు బ్రీఫ్‌కేసు తెరిచాడు అతని కళ్ళు చెదిరాయి కళ్ళు చీకట్లు కమ్మాయి కాళ్ళు చేతులు వణికాయి లోపల ఏవో కాగితాలు, నూరు రూపాయల కట్ట ఒకటి ఆ కట్టలో ఎన్ని వున్నాయో? వెంకట్రావు వెంటనే భార్యని పిలిచాడు

వెంకట్రావు జరిగిన విషయం చెప్పాడు భార్యకు

భర్త బారుకెళ్ళి తాగివచ్చినందుకు ఏమీ అనకపోవటానికి కారణం తనతో తెచ్చిన బ్రీఫ్‌కేసులో డబ్బు అని గ్రహించాడు వెంకట్రావు

వెంకట్రావు నోట్లు లెక్కపెడితే అరవై రెండు వున్నాయి అంటే ఆరువేల రెండు వందలు బ్రీఫ్‌కేసులో వున్న కాగితాలద్వారా సూట్‌వాలా పెద్దవ్యాపారస్థుడని తెలిసింది

"పోనీ లెండి మన కష్టాలు, అప్పులు

మీ కేశ సౌందర్యాభివృద్ధికి కొబ్బరినూనె కంటె అతి ఉత్తమమైనదేది?

కేశవర్ధినిని
చేర్చిన కొబ్బరినూనె

OBM 6119/TG



అవును! మీరు ప్రతి నిత్యమూ తలకు రాసుకుంటూన్న కొబ్బరినూనెలో కొన్ని చుక్కలు కేశవర్ధినిని కలపండి తల చర్మానికి అంటేటట్టుగా తలకు రాసుకోండి.
ఇదే అందంగా తల వెండ్రుకలు పెరగడానికి సాంప్రదాయిక రహస్యము–కేశవర్ధిని.
వెంటనే ఒక బాటిల్ కేశవర్ధినిని కొని వాడండి.

కేశవర్ధిని ప్రోడక్ట్స్ (మద్రాసు)
మద్రాసు-600 092

ఆ డబ్బుతో తీరిపోతాయి దేవుడు మనల్ని రుణించడు అందుకే ఎప్పుడూ బారు ళ్ళని మిమ్మల్ని, ఆ మధు బారుకు తీస్కె గ్ళాడు సూట్‌వాలా బ్రీఫ్‌కేసు మరిచిపోయాడు ది మీకంట పడటం, తెలివిగా మీరు దాన్ని సుకురావటం, యిందులో యింత డబ్బుం టం '' వెంక్రటావు భార్య ఏకరువు పెడుతోంది

ఆ డబ్బు చూడగానే వెంకట్రావుభార్యలో వో కోరికలు, ఆశలు వూపిరిపోసుకున్నాయి

''ఒకసారి మనం పదిరూపాయలు పోయి ందుకే ఎంత బాధపడ్డాం! అటువంటిది యింత డబ్బు పోయినందుకు ఆయన యెంత బాధపడతాడో, ఆలోచించావా నువ్వు? '' అన్నాడు వెంక్రటావు

''ఛీ ఏమ్మాటండీ అవి! శుభమాని డబ్బుదొరికితే అవన్నీ ఎందుకు జ్ఞాపకం చేసు కొంటారు? మంచి మాటలు నోటికి రావా ఏమిటి? ''

''మన డబ్బు పోతే మనం ఎంత బాధ పడతామో ఇతరులు కూడా అలాగే బాధ పడతారు కదా! ''

''సర్లెండి అందరూ మీలాగే యింత నీతిగానూ, నిజాయితిగానూ వుంటే యీ దేశం యిలా ఎందుకు తగలడుతుంది? ''

''ఈ బ్రీఫ్‌కేసు నేను సూట్‌వాలాకు తిరిగి యిచ్చేస్తాను మనకెందుకు? ఎంత మంది నోళ్ళుకొట్టి సంపాదించేడో అవన్నీ మనకనవసరం మనది కానిది మన కొద్దు '' వెంక్టావు తేల్చి చెప్పేసాడు తన వుద్దేశాన్ని

వెంక్రటావు భార్య ఏదో డబ్బు చూడ గానే అలా అన్నది కాని, ఆమెక్కూడా యిత రుల డబ్బుమీద ఆశలేదు మనకుండాలి కాని, ఎవరో పోగొట్టుకున్న డబ్బుమీద ఆశలు పెంచుకొంటే అది ఎప్పటికైనా మరో విధంగా పోతుందని అతని భార్యకు తెలుసు

ఆ రాత్రి వెంకట్రావుకు నిదపట్టలేదు. తనక్కావలసిన మూడొందల గురించి ఓ నిశ్చయ అభిప్రాయానికొచ్చాడు- అది భార్య గొలుసు బాంకులో పెట్టి డబ్బు తెచ్చు కోవటమే! అంతకన్నా మరోదారి అతనికి కనబడలేదు భారంగా తెల్లారింది

బ్రీఫ్‌కేసులో దొరికిన అడ్రస్ పకారం వెంకటావు సూట్‌వాలా యింటికి బయలు దేరాడు

వెంకటావు సూట్‌వాలా ఇల్లు తేలిగ్గానే తెలుసుకొన్నాడు బ్రీఫ్‌కేసుని అతనికి ఇచ్చే సాడు కాని బ్రీఫ్‌కేసు విషయం సూట్‌వాలాకు జ్ఞాపకమే లేదు ఆఫీసులోనే తను దానిని వదిలినట్లుగా భావిస్తున్నాడతను

బ్రీఫ్‌కేసు తెరచి చూసాడు, వెంకట్రావు కోరినట్లుగానే!

అందులో తను పెట్టిన కాగితాలు డబ్బు మిగిలినవి అన్నీ యథాస్థానం లోనే వున్నాయి అతని నిజాయితీకి మెచ్చు కొని, అయిదు వంద రూపాయి నోట్లు వెంకటావు చేతిలో పెట్టబోయాడు సూట్‌వాలా

''ఆ బహుమతి తను తీసుకోవాలా వద్దా? తీసుకొంటే అవసరం తీర్చుకో వచ్చు లేకపోతే డబ్బుకోసం మరోసారి పయత్నించవలసి వుంటుంది ఏం చెయ్యాలి? '' ఆలోచనలో పడ్డాడు వెంకట్రావు

''తన నిజాయితీకి సూట్‌వాలా అయిదు వందలకు వెలకట్టేడన్న మాట! అతని వస్తువు అతనికేఅందించటంలో నిజాయితీ ఏముంది? అందుకు ఓ రేటు వుంటుందా? ''

''వద్దుసార్! మీ బీఫ్‌కేసు మీకు ఇచ్చా నన్న తృప్తి, సంతోషం నాకు చాలు! దయ చేసి వెలకట్టకండి! వస్తాను '' అంటూ వెంక్రటావు సూట్‌వాలాతో కరచాలనం చేసి బయటకు నడిచాడు.

మర్నాడు వెంక్రటావు ఆఫీసుకు బయలు దేరాడు

''భార్య గొలుసు బ్యాంకులో పెట్టి, డబ్బు తెచ్చుకోవడమా? లేక ప్రావిడెంటు ఫండు నుంచి అప్పుతీసుకోవటమా? ప్రత్యేక కారణాలు ప్రావిడెంటుఫండు దరఖాస్తులో వివరంగా తెలుపుతూ, అధికారితో మొర పెట్టుకొంటే, డబ్బు శాంక్షను చేసారు '' మొదటి ఆలోచన కంటే, రెండవదే బాగా వుందనిపించింది తనకు తెలియకుండానే, కావలసిన దానికంటే మరో మూడువందలు అదనంగా కోరాడు!

బిల్లు సెక్షనుకెళ్ళి, అప్లికేషను యిచ్చి సాధ్యమైనంత త్వరలో పరిశీలించి, ఎకౌంట్సు సెక్షనుకు పంపమని క్లార్కుని అర్థించాడు

ఆ రోజు సాయంత్రం రోజూలాగే పెందలాడే ఇల్లు చేరాడు వెంక్రటావు రోజూలాగ భార్య గుమ్మంలో కనబడలేదు కాలింగు బెల్ కొట్టాడు, తలుపులు తెరుచుకొనే వున్నప్పటికీ! పిల్లలు రోడ్డుమీద ఆడుకొంటు న్నట్లు చూసాడతను

తను వచ్చి పదినిముషాలయింది. అంత వరకు శ్రీమతి నోరు విప్పనేలేదు కాఫీ ఇచ్చే ప్రయత్నం కూడా చేయుటంలేదే? ఏమయింది?

అయిదారుసార్లయినా ''ఏమయింది'' అని అడిగివుంటాడు.



మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!
7400 TG

డా॥ పి వి కె రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.
వివాహము వాయిదా వేయ
నవసరము లేదు హస్త
ప్రయోగం, నరముల బల
హీనత, శీఘ్రస్ఖలనము లకు
ఆయుర్వేద చికిత్స
పోస్టుద్వారా చికిత్స కలదు

రావూస్ క్లినిక్,
టి బి రోడ్, తెనాలి
ఫోన్ 700, 1010.

మీకు బేబి/బాబు కావాలా

ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలతో నిరాశ
చెందిన సోదరీమణులు అనేకులు మా
సలహాలచే సంతానవతులయి ఇచ్చినయోగ్యతా
పత్రములు గలవు. స్త్రీ పురుష సంధ్యాదోష
నివారణా నిపుణులు. ఉచిత వివరములకు:

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

రామాలయం వీధి, తెనాలి—2.	2వ లైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3.

డబ్బు కోసం

"ఏమండి! మన రోజులు బాగా లేదండి! ఈ రోజు ఎదురింటి లక్ష్మి గారితో కలసి "దొంగరాముడు" సినిమాకు మార్నింగు షోకు వెళ్ళానండి రమ్మనమని బలవంతం చేస్తే! హడావిడిలో పెరటో పెట్టిన బాయిలరు లోపల పెట్టడం మరిచి పోయాము సినిమా చూస్తుంటే మధ్యలో జ్ఞాపకం వచ్చిందండి, బాయిలరు విషయం తీరా సినిమా అయ్యేక ఇంటికొచ్చి చూస్తే బాయిలరు కనబడలేదండీ! వెధవలు ఎవరు తీసుకుపోయారో ?" ఆ పైన చెప్పలేక ఏడవసాగిందామె

'కరువులో అధికమాసమో ? లేకమూలిగే నక్కమీద తాటిపండు పడటమో ?'— అతనికి తెలియలేదు

* * *

మర్నాడు ఆఫీసులో పోయిన బాయిలరు గురించి స్నేహితులతో చెప్పాడు వెంకట్రావు. పోలీసు రిపోర్టు యివ్వటం వలన, పోలీసు స్టేషను చుట్టూ తిరగటం... కాలయాపనా తప్ప ఫలితం వుండదని; అదృష్టం బాగుండి దొరికితే విన్నెళ్ళకో... ఏ స్థితిలోనో అని... చెప్పారు అనుభవజ్ఞులు.

రిపోర్టు యిచ్చే ఆలోచన విరమించుకోక తప్పలేదతనికి!

ఓ స్నేహితుడు చెప్పాడు, "రామకృష్ణా పురంలో సెకండ్‌హాండ్ బజారులో, ఏ వస్తువైనా మిగిలిన ప్రాంతాల్లోకంటే చవకగా లభిస్తాయని... అక్కడ ప్రయత్నించమని.,

అదృష్టం బాగుండి తక్కువ ధరలో బాయిలరు లభిస్తే, కొనేందుకు డబ్బేది ?

ప్రావిడెంటు ఫండు డబ్బు వారంరోజులకు గాని రాదు... అంతవరకు వేచివుండటం తన కిష్టంలేదు... 'శుభస్య శీఘ్రం' అన్నారు. ఎవరి దగ్గరా, అప్పు మొన్నటి వరకూ పుట్ట లేదు... ఇప్పుడు బాయిలరు కొనేందుకు కూడా డబ్బుకావాలి! ఈ పరిస్థితుల్లో రాజ్యలక్ష్మి తప్ప మరెవరూ వెంకట్రావు దృష్టిలో కనబడలేదు.

చివరకు ఆమెనే అడిగేందుకు నిశ్చయించుకొన్నాడతను.

జరిగింది రాజ్యలక్ష్మికి చెప్తూ, "... మీరు ఏమి అనుకోకపోతే, అర్జంటుగా ఆరు వందలు సర్దాలి! వారం రోజుల్లో ప్రావిడెంటు ఫండు డబ్బురాగానే ఇచ్చేస్తాను" బలవంతం మీద అడగక తప్పలేదు

"ఇప్పుడే కావాలా లంచ్ తర్వాత ఇవ్వచ్చునా ?" అందామె

"ఇప్పుడే కావాలి చెప్పాగా రామకృష్ణ పురం వెళ్ళాలని!"

"అయితే ఇంటికి వెళ్ళిపోదాం పద" అంటూ రాజ్యలక్ష్మి నవ్వుతూ ఇంటికి దారి తీసింది ఆ నవ్వులో అర్థం అవగతం అయినా, దానిని కార్యరూపంలో పెట్టే స్థితిలో వెంకట్రావు లేడు

ఆమె వెనుకే నడిచాడు అతను

* * *

ఆ ఫ్యాక్టరీలో స్టెయిన్‌లెస్‌స్టీలు, ఇత్తడి, రాగి వస్తువులు, పాత్రల తయారీలోపాటు, పాత సామానులకు మెరుగు పెడుతుంటారు మరో వైపు పాత సామానులు కూడా అమ్ముతుంటారు.

తనకు కావలసింది పాతదే! కొత్తది కొనేందుకు డబ్బు వున్నా ఇంత దూరం రానవసరం లేదని అతనికి తెలుసు!

పాతసామానులు స్టీలు... ఇత్తడి...రాగివి వేరువేరుగా చక్కగా వుంచారు. వెంకట్రావు దృష్టి రాగి బాయిలర్లు పెట్టబడిన వైపు మళ్ళింది. గిరాకిరాగానే యజమాని తన గది నుంచి బయటకు వచ్చాడు.

వెంకట్రావు ఒక బాయిలరు తీసి పరిశీలిస్తున్నాడు. అది అచ్చం తన బాయిలరుగా కనబడటంతో మరింత పరీక్షగా చూడ సాగాడు... బాయిలరు మూత లోపలిభాగాన.. క్రిందిభాగానా వ్రాయబడ్డ పేరు కొట్టివేయబడి వుంది...

గిరాకీ ఇష్టపడి కొనుక్కుంటే సరి! లేకపోతే దానికి మెరుగుపెట్టి, కొత్తసామానుల విభాగానికి తరలించి అమ్మేస్తారు.

మరింత పరీక్షగా చూసేసరికి, అది తన పేరే అని తెలుసుకున్నాడు తను... తన పక్క నిలబడ్డ వ్యక్తి వైపు తలెత్తి చూసాడు... యజమాని... బ్రీఫ్‌కేసు తీసుకొన్న సూట్‌వాలా! ప్రక్కనే నిలబడి వస్తువులు చూపిస్తున్న సేల్స్‌మన్.. తమ కాలనీలో రోడ్ల మీద కాగితాలు... ఇనుప ముక్కలు ఏరుకొనే వాడుగా గుర్తించేసరికి, వెంకట్రావు గుండె ఒక్కసారి 'పట్టాలు తప్పిన రైలు'లా ఆగినట్టు అనిపించింది...